## జాతకం

# పూర్తి జాతకానికి పుట్టినతేది తప్పనిసరి

పేరు: సుబ్రహ్మణ్య
పుట్టినతేది: 27-10-1982
సమయం: బుధవారం రాత్రి 8 గంటలకు
జన్మస్థలం: నారాయణవరం (మండలం), చిత్తూరు జిల్లా
ప్రశ్న: నా పేరు సుబ్రహ్మణ్యం. ఎక్కువమంది సుబ్బు అని పిలుస్తారు. ఎంత కష్టపడి పని చేసిన ఫలితాలు కనిపించడం లేదు. ఏ పని చేపట్టినా పూర్తి చేయలేకపోతున్నాను. వివాహ ప్రయత్నాలు చేస్తున్నారు. ఫలించడం లేదు. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాను. ప్రస్తుతానికి ప్రొవిజనల్ స్టోర్ నడుపుతున్నాను. కానీ పెద్దగా రాణించడంలేదు. కావున పరిష్కారం చూపించాలని మనవి.

2012 ఆగస్ట్ తరువాత చక్కని సంబంధం వస్తుంది. అలాగే వృత్తిపరంగా ఎదుగుదల వుంది.

పరిహారాలు:

★ ప్రతి శనివారం దేవాలయ సందర్శన
★ నీలం+పచ్చ కలిపి కుడిచేతి మధ్యవేలికి ధరించండి
★ రాహు, గురు జపం చేయండి
★ 'పడమర' ముఖం పనికిరాదు
★ ప్రతి శనివారం (వీలైనన్ని సార్లు) అమ్మవారికి కుంకుమ పూజ చేయించండి

★★★

'సూర్య' పత్రిక సంపాదకులకు నమస్కారము. 'జాతకం' శీర్షిక బాగుంది. నాకు సంబంధించిన వివరాలను కూడా పంపుతున్నాను. దయచేసి జాతకం శీర్షికలో తెలుపగలరు.

పేరు: పి.శ్రీనివాస్
పుట్టినతేది: 04-07-1972
సమయం: ఉదయం 10-35 ని॥
జన్మస్థలం: మంగళగిరి, గుంటూరు జిల్లా
ప్రశ్న: నేను గ్రూప్-1 2012లో డిప్యూటీ కలెక్టర్ వంటి సర్వీసులకు సెలెక్ట్ కాగలనా? అందుకు మీ సూచనలు తెలియజేయగలరు.

2012 నుంచి 2013 మే లోగా అయితే అవకాశాలు బలంగా ఉన్నాయి.

పరిహారాలు:

★ కెంపు, పుష్యరాగం ధరించండి
★ 2012 ఆగస్ట్, ఆ తరువాత 2012 నవంబర్ దాకా కొంత ఇబ్బంది
★ ఆ సమయంలో సూర్య నమస్కారాలు, రవి, శుక్ర, కేతు జపాలు చేయండి
★ దక్షిణ ముఖం అస్సలు పనికిరాదు
★ "సుమంతో సుమంతో శ్రీ కార్తవీర్యార్జునాయనమః" అనే శ్లోకాన్ని వీలైనన్ని సార్లు పఠించండి

★★★

నా పేరు చల్ల సంగమేశ్వర్‌రెడ్డి, పుట్టినతేది, సమయం తెలియదు. కానీ పుట్టిన సంవత్సరం మాత్రం 1988. స్కూల్ ప్రిన్సిపాల్ నా సర్టిఫికెట్‌లో 28-08-1988 అని వేశారు. అది అలాగే కంటిన్యూ అవుతున్నది. ప్రతి సంవత్సరం బర్త్ డే కూడా జరుపుకుంటున్నాను. మా పేరెంట్స్ మిస్టేక్ వల్లనా సర్టిఫికెట్‌లో సంగమేశ్వర్‌రెడ్డికి బదులుగా సంగారెడ్డి అనివుంది. మావాళ్ళు కూడా అలాగే పిలవడం జరిగింది. ఇది డిగ్రీవరకు కంటిన్యూ చేశాను. గత ఏడాది ఏపీ గెజిట్‌కు వెళ్ళి సంగమేశ్వర్‌రెడ్డిగా మార్చుకున్నాను. విషయం ఏమిటంటే నేను దూరవిద్యా విధానంలో డిగ్రీ పూర్తిచేశాను. ప్రస్తుతం ప్రైవేటు ఉద్యోగం మానేసి ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతున్నాను. గ్రూప్స్, బ్యాంక్ ఎగ్జామ్స్, ఇతర కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ అవుతున్నాను. కావున దయచేసి నా జాతకంలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉందా? లేదా అనేది తెలియజేయగలరని మనవి. అలాగే నా యొక్క రాశి, జన్మనక్షత్రం గురించి వివరించగలరని ప్రార్థన.

మీ పుట్టినతేది, సమయం తెలిస్తే తప్ప పూర్తి వివరాలు చెప్పటం కష్టం. మీ జన్మనక్షత్రం, రాశి తదితర వివరాలు కేవలం పుట్టిన సంవత్సరంతో చెప్పలేం. తేదీ, సమయం ఉంటేనే అది సాధ్యం.

★★★

సూర్యదినపత్రిక వారికి నమస్కరించి వ్రాయునది. నా పేరు పి.హరికృష్ణ, పుట్టినతేది: 07-11-1996, సమయం: సాయంత్రం 5-53 ని॥, జన్మస్థలం: కోదాడ, నల్గొండ జిల్లా. నాకు విద్యాయోగం ఎలా వుంటుంది. నాకు ఏ గ్రూప్ అనుకూలంగా ఉంటుంది. అనుకూల రత్నం ఏది? వివరించండి.

2014 దాకా విద్య ఇప్పుడు ఎలా సాగుతున్నదో అలాగే వుంటుంది. అయితే మీరు చాలా చాలా కృషి చేస్తే గాని అనుకున్న స్థాయికి వెళ్లలేరు.

పరిహారాలు:

★ సూర్య నమస్కారాలు, సూర్యుని యొక్క 'ఆదిత్య హృదయం' పారాయణ చేయండి.
★ తూర్పు దిక్కు మీకు పనికిరాదు
★ కెంపు ధరించండి
★ వీలైతే ఇంద్రనీలం కూడా ధరించండి
★ 2014 తరువాత బాగుంటుంది

★★★

పేరు: పి.కృష్ణ
పుట్టినతేది: 07-11-1996
సమయం: సాయంత్రం 05-53 ని॥
జన్మస్థలం: కోదాడ, నల్లగొండ జిల్లా
ప్రశ్న: చదువులో నాకు తగిన కోర్సు ఏది? ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా? రాదా? వివరించండి.

మీకు మార్కెటింగ్, కంప్యూటర్స్ తగిన కోర్సులు. ఇంకా ప్రభుత్వ ఉద్యోగం చాలా కృషి చేస్తే గాని రాదు.

పరిహారాలు:

★ ప్రతి ఆదివారం, మంగళవారం దేవాలయ సందర్శన చేయండి
★ ఇంద్రనీలం ధరించండి
★ సూర్య నారాయణుని పూజించాలి
★ ఆదిత్య హృదయం పారాయణ చేయండి
★ ఆదివారం నవగ్రహ దేవాలయ సందర్శన.

- డా. ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ......................
పుట్టిన వూరు (మండలం) : .............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,*
*జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*
*ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com